



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం 28 మార్చి 2025 5 పేజీలు

## సెర్ప్ లక్ష్యాల సాధనకు
# కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్
- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి సంఘాలకు చెల్లించేలా చర్యలు
- కుట్టు కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి
- నవంబర్ వరకు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి
- సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సీఈఓ డి. దివ్య దేవరాజన్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్లో సెర్ప్ (మిగతా 2లో)





## జుక్కల్ మండల కేంద్రంలోని పాఠశాలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డ
# ఎనిమిది మంది అరెస్టు ముగ్గురు పరారీ

- జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలో గణిత పరీక్షలో వీకున్న తన కొడుకును ఎలాగైనా పాస్ చేయించాలని ఆరాటంతో కొడుకుతో పాటు పలువురని కటకటకటాల పాలయ్యారు. కామారెడ్డి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది మాల్ ప్రాక్టీస్ చేస్తున్న ఘటనలో 11 మంది పై కేసు నమోదయింది. వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అరెస్ట్ అయినా 8 మందిలో ఇద్దరు విలేకరులు కూడా ఉన్నారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం మీడియా ప్రతినిధులకు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జుక్కల్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల పరీక్షా కేంద్రంలో గణిత పరీక్ష పేపరు నడుస్తున్న తన కుమారుడు సరిగా బోధన లేకపోవడంతో విద్యార్థి తండ్రి జాదవ్ సంజయ్ తన కొడుకు పరీక్షలో సరిగా రాయక పోవడంతో వాటర్ సప్లై చేస్తున్న ఉద్యోగంలో చేరి ఒక వ్యక్తితో మచ్చిక చేసుకొని ఆ వ్యక్తితో తెల్లని కాగితం ఇచ్చి తన కొడుకుకు వివరాలు చెప్పి ప్రశ్నలు రాసుకొని అతని నుంచి మరో రిపోర్టర్‌కు వాట్సాప్‌లో పంపారు సదర్ విలేకరి ఆ పేపర్ ను హోల్డింగ్ చేసి లోకల్‌గా ఉన్న (మిగతా 2లో)




## కామారెడ్డిలో
# ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఇద్దరు పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు వారిని సస్పెండ్ చేసినట్లు కామారెడ్డి జిల్లా రాజేష్ చంద్ర ప్రకటించారు. బాన్సువాడ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ ఎస్ కిరణ్, హోంగార్డు ఎం.గంగాధర్‌లను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పాత బాన్సువాడలో జరిగిన ఒక కల్లు దుకాణం ఘటనలో గొల్ల శ్రీనివాస్ అనే వ్యక్తిపై దురుసుగా పోలీసులు ప్రవర్తించినందుకు(మిగతా 2లో)



## ఎమ్మెల్యే ధన్ పాల్ వ్యాఖ్యలకు
# స్పందించిన ముఖ్యమంత్రి

- అసెంబ్లీ సాక్షిగా సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా జరుగు తున్నాయి అని మాట్లాడటం జరిగింది. అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపో యి ఆత్మహత్యలు చేసుకున్నారని దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయని ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్నా కథనాలపై విచారణ జరపాలని ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసు కోవాలని గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చినట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని దోషులు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకొవాలని అసెంబ్లీలో డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి బుధవారం అసెంబ్లీలో సిట్ వేసి విచా రణకు ఆదేశించడం జరిగింది. బెట్టింగ్ యాప్‌ల నుండి యువతను రక్షించాలని బెట్టింగ్ యాప్ ఓనర్లపై చర్యలు తీసుకోవాలన్నా డిమాండ్‌కు స్పందించి ముఖ్య మంత్రి సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించడం పట్ల ఎమ్మెల్యే ధన్ పాల్ ధన్యవాదాలు తెలిపారు.



# చింతామణిపల్లిలో దారుణ హత్య



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం చింతామణిపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దారుణ హత్య జరిగింది. ముత్యంపేటకు చెందిన గొల్ల రమేష్‌ను దారుణంగా కట్టెలతో దాడిచేసి గాయపరచడంతో గాయాల పాలై ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు చింతామణిపల్లి గ్రామస్తులు తెలిపారు. కారు అమ్మకం కొనుగోలు విషయంలో గొడవ జరిగి దాడి జరిగింది. కారు డబ్బుల కోసం చేసిన దాడిలో ముత్యంపేట గ్రామస్తులు చనిపోయాడని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు ఆటంకం కలగకుండా దోమకొండ ఎస్సై డి.స్రవంతి ఆధ్వర్యంలో పలు పటిష్ట ఏర్పాటు చేశారు.

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణ జరపని పక్షంలో, ఆ కేంద్రాలను ఐకేపి మహిళా సంఘాలకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుని, వాటిని స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని, దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు జరిగేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని, పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని తెలిపారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. మూడు నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోకపోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి, స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ చార్జెస్ 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా నెలకొల్పబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్, ఎల్డీఎం అశోక్ చౌహాన్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మెప్మా పిడి రాజేందర్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ జరిగేలా చూడండి..

## - కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి - 65వ మహాజన సమావేశంలో రైతులు..

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 65వ మహాజన సభ సమావేశం న్యాలకంటి అబ్బన్న అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన 2 లక్షల రైతు రుణమాఫీ రైతులందరికీ అందించాలని, కొనుగోలు కేంద్రాలు తొందరగా ఏర్పాటు చేయాలని రైతులు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. సంఘ సీఈఓ మహేష్ సంఘం యొక్క లావాదేవీలను, లాభనష్టాలను, ఖాతాను చదివి వినిపించడం జరిగింది. అనంతరం సమావేశంలో కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలను ఆమోదించడం, 2025- 26 ఆర్థిక సంవత్సరం



సంఘం యొక్క బడ్జెట్ అంచనా, బడ్జెట్ రూపొందించి ఆమోదించడం జరిగింది. రాంపూర్, ఫతేనగర్ రైల్వే గేట్ మరమ్మతులు చేస్తున్నందున అటువైపు గ్రామాలలో ఉన్న రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఫతేనగర్ రైతులకు గతంలో మాదిరి క్రాప్ లోన్స్ ఇవ్వాలని, ఫతేనగర్, దర్యాపూర్ గ్రామాలలో గోదాలములు నిర్మించుట గురించి, 2 లక్షల పైన గల రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలని, సొసైటీ లో జరిగిన ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 2024 జమ కర్చులను ఆమోదించిన పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానలు చేయడం జరిగింది. అంతకుముందు లోడ్ బియ్యం ఏమయ్యాయని, రైస్ మిల్ లెక్కలు తెలపడం లేదని డైరెక్టర్ బాల గంగాధర్ నేలపై కూర్చుండి నిరసన తెలిపారు. అనంతరం అధ్యక్షుడు అబ్బన్న మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యన్ని దళారులకు కాకుండా కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డబ్బులు తొందరగా వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారిని రమావతి, సంఘ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి

## - మండల దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లూరి రాజారాం డిమాండ్

**సూర్య మోర్తాడ్**

పాడేరు పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లూరి రాజారాం డిమాండ్ చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం సంఘ సభ్యులతో కలిసి నిరసనలు వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒకచోట ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వివిధ మతాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు అనుకున్న స్థాయిలో స్పందించడం లేదని అన్నారు. విచ్చలవిడిగా దాడులు, హత్యలు, మానభంగాలు, ఇలా రోజురోజుకు అరాచకాలు మితిమీరిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే వదిలేస్తే రాబోయే రోజుల్లో పరిస్థితులు చేజారిపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే గతంలో చూసిన సంఘటనలు పునరావృతం అవుతాయనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించి, మళ్లీ యధావిధిగా మరిచిపోతుండడం వల్లే ఇలాంటి సంఘటనలు నిత్యం జరగడానికి కారణంగా చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు, మౌనం పాటించకుండా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నిందితులకు శిక్ష పడేలా పోరాటాలు చేయాలన్నారు. మేధావుల మౌనం దేశానికి నష్టం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి రవి, సంజీవరావు, రవి, జాంబవ చామర్ పాల్గొన్నారు.



# జుక్కల్ మండల కేంద్రంలోని పాఠశాలలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడ్డ ఎనిమిది మంది అరెస్టు ముగ్గురు పరారీ

(మొదటి పేజి తరువాయి)

డిజిటల్ మీడియా గ్రూపులో షేర్ చేశారు. ఆ తర్వాత మైనర్ బాలుడు పరీక్షా కేంద్రానికి వెళ్లి మరొక మైనర్ బాలుడు ఫోన్ నుంచి ప్రశ్నలతో కూడిన ఫోటో తీసి కరోబార్కు పంపించి డిలీట్ చేశారు. దీనిని పోలీసులు గుర్తించి ఈ ప్రశ్నలు బయటకు వెళ్లకుండా విచారణ చేపట్టి ఆరుగురు నిందితులను ఒక యూట్యూబ్ ఛానల్ విలేకరిని పాటు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ వాట్సాప్ మరో బాలుడు పరారి లో ఉన్నట్లు తెలిపారు.

# కామారెడ్డిలో ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

(మొదటి పేజి తరువాయి)

క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేసినట్టు కామారెడ్డి జిల్లా ఎస్పీ ప్రకటించారు. విధుల నిర్వహణలో పోలీసులు ఏలాంటి దురుసు ప్రవర్తన, అతిగా ప్రవర్తించడం చేయవద్దని నిబంధనల మేరకు పోలీసులు విధి నిర్వహన చేపట్టాలని డ్యూటీలో దురుసుగా, అతిగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే తగిన చట్టరీత్య తీసుకుంటామని కామారెడ్డి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# సీజ్ చేసిన ఇసుక వేలం పాట

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం మూడు టాక్టర్ల ఇసుకను రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలంపాట ద్వారా 5100 రూపాయల ఆదాయం వచ్చిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్నారు. గత వారం రోజుల క్రితం అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వేలంపాట కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అశోక్ తో పాటు తదితరులున్నారు. నిజాం సార్ పోలీస్ స్టేషన్లో వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

# ఎండలకు కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**



ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఉపాధి కూలీలకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని భాయం పల్లి,కోర్పోల్ గ్రామంలోని ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కోర్పోల్ గ్రామంలో ఫార్మేషన్ రోడ్ వర్క్,బాయంపల్లి గ్రామంలో ఫిష్ ఫండ్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారంగా కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు. కూలీల శాతం పెంచి వారికి పనులు చూపించాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. కూలీలు ఉదయం పూట పనులకు వచ్చి ఎండ కాకముందే ఇంటికి వెళ్లాలని తెలిపారు. అనంతరం కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఆశ వర్కర్లు పిలిపించి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు త్రాగునీటి సౌకర్యం పంచాయతీ కార్యదర్శిలు కల్పించాలని తెలిపారు. వీరి ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కాళిదాస్,సాయిలు కూలీలు పాల్గొన్నారు.

# మెడికల్ అధికారులకు ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ శిబిరం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక శిక్షణ శిబిరం ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జిజిహెచ్ సూపర్డెంట్ ఫరీదా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ ఆఫీసర్లకు ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో డాక్టర్ ఫరీదా తో పాటు ఓబిహెచ్ టి విజయలక్ష్మి ఓబిహెచ్ ప్రొఫెసర్ డా. రేఖ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డిఎంహెచ్ఓ మరి అధికారులు నర్సింగ్ స్టాప్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇందులో ఎంపీపీ ఆక్ట్ అండ్ రూల్స్ ఎక్స్ప్రెషన్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ పిఎసిఎస్ పిఏ ఎఫ్ పి మెంటేషన్ ఆఫ్ సి ఎ సి మరియు ఇతర ట్రాఫిక్ మీద అవగాహన కల్పించారు ప్రాక్టికల్ అవేర్నెస్ కల్పించడం తోపాటు ఐదు రోజులు ఈ ట్రైనింగ్ విజయవంతంగా కొనసాగుతుంది.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## - మహిళల భద్రతపై ప్రత్యేకంగా అవగాహన

**సూర్య రాజంపేట**

విద్యార్థులు వేసవి సెలవుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రాజంపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించగా, ఇంటికి వెళ్లినప్పుడు అపరిచిత వ్యక్తులతో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువు లకు ఈతకు వెళ్లి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు




పాటించాలని తెలియజేశారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఈ సమస్యల కోసం 100, 1098 నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని, దుర్వినియోగం చేయరాదని హెచ్చరించారు. సైబర్ నేరాల నివారణకు టోల్‌ఫ్రీ నంబర్ 1930ను వినియోగించుకోవాలని తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడం తోపాటు, షీటీం నెంబర్ 8712686094ను గుర్తుంచుకోవాలని, అత్యవసర సమయాల్లో T-సేఫ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ఎంతో మేలని వివరించారు. రోడ్డు భద్రత, మాదక ద్రవ్యా ల ముప్పు గురించి వివరించగా, ద్విచక్ర వాహనాలను నడిపే విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, మాదకద్రవ్యాల నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, రాజంపేట పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఆర్కిడ్స్ పాఠశాలలో ఘనంగా ఇంగ్లీష్ ఫేయిర్, ఇంగ్లీష్ ఫెయిర్ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించింది

**సూర్య కామారెడ్డి**

ఆర్కిడ్స్ పాఠశాలలో నందు ఇంగ్లీష్ ఫెయిర్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. గురువారంఈ కార్యక్రమం విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించింది. విద్యార్థులు వివిధ ఆసక్తికరమైన కార్యకలాపాల ద్వారా తమ సృజనాత్మకతను, భాషా సామర్థ్యాలను ప్రదర్శించారు. విద్యార్థులు నాటకాలు, స్క్రిప్టెడ్ ప్లేస్, స్కై డ్రాప్, ఫోనేటిక్ సౌండ్స్ డెమోన్‌స్ట్రేషన్ లతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్, వృత్తులు, రైల్వే స్టేషన్ కమ్యూనికేషన్, గ్రీన్ లీఫ్ మార్కెట్, ఫ్రెష్ ఫ్రూట్ మార్కెట్ వంటి నిజజీవిత సంభాషణల ద్వారా భాషను వినూత్నంగా అభ్యసించారు. జంతువులు మరియు వాటి





పిల్లల మాదిరిగా నటించడం విద్యార్థులకు వినోదా త్మకంగా మారింది. ఇంగ్లీష్ సంభాషణలకు సంబంధించి ఫుడ్ ఫెస్ట్ నిర్వహించబడింది, ఇందులో విద్యార్థులు ఆహార పదజాలాన్ని, భిన్న సంస్కృతుల గురించి నేర్చుకునే అవకాశాన్ని పొందారు. సుమారు 500 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సందర్శించి, పాఠశాల తలపెట్టిన వినూత్న ప్రయత్నాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు ఛైర్మన్ Ch. గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఇంగ్లీష్ ఫెయిర్ ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలను, సమర్థమైన ప్రజాసంభాషణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ RK గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ సిఈఓ డా. ముస్కు జైపాల్ రెడ్డి గారు, డైరెక్టర్ మర్రి సదాశివ రెడ్డి గారు,వైస్ ప్రిన్సిపాల్ మర్రి భూలక్ష్మి, అకాడమిక్ ఇంచార్జి వసంత మరియు అధ్యాపక బృందం చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదం డ్రులు పెద్దఎత్తున హాజరై భాషా అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చే ఇలాంటి కార్యక్ర మాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని నిరూపించిం ది. ఈ ఇంగ్లీష్ ఫెయిర్‌ను విజయవ ంతం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు.



## హనుమాన్ దీక్షాస్వాముల పూజ కార్యక్రమంలో ఏనుగురవీందర్ రెడ్డి

**సూర్య - బాన్సువాడ**



బాన్సువాడ మండలం ఇబ్రహీం పేట్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన హనుమాన్ దీక్షాస్వాముల పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ దీక్షా స్వాములకు ఏర్పాటు చేసిన బిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ దీక్షా తీసుకోవడం అనేది మీ భక్తి మరియు అధ్యాత్మిక ప్రయాణం లో ఒక అధ్భుతమైన మార్గమే కాకుండా,బలం, ధైర్యం, భక్తిని సూచిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజమ్మ గణేష్, దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సరంపల్లి లక్ష్మీదేవి ఆలయ మొదటి వార్షికోత్సవం

**సూర్య రాజంపేట**

సరంపల్లి గ్రామంలోని లక్ష్మీదేవి ఆలయంలో మామిండ్ల, ముల్కవారి వంశస్థుల ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతి మంత్ర పఠనం, గణపతి గౌరీ పూజ, నవగ్రహ వాస్తు మంటప పూజలు, గణపతి నవగ్రహ వాస్తు యజ్ఞం, శ్రీ సూక్తాహవనం, పూర్ణాహుతి, లక్ష్మీదేవికిపంచామృతాభిషేకంకుంకుమ పూజ, మంగళహారతి నిర్వహించారు. అంతేకాకుండా తీర్థ ప్రసాద వితరణ, ఒడి బియ్యం పోయడం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ విషయాన్ని గ్రామ పురోహితులు శశికాంత్ శర్మ తెలిపారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణ ఆధ్వర్యంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి రక్త నమూనా లు సేకరించి వారికి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోవాలని సూచించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంగ్లభాష అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి**



ప్రభుత్వ ఆర్ సైన్స్ కళాశాల కామారెడ్డిలో ఆరవ రోజు ఎన్ఎస్ఎస్ మొదటి, రెండు, మూడో యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో చెట్ల చుట్టూ గుంతల నిర్మాణం, ఇటికలకు సున్నం వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వి నరసింహం మాట్లాడుతూ, వాలంటీర్లు మరియు విద్యార్థులు అందరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించాలన్నారు. ఆంగ్ల భాష పై పట్టు సాధిస్తేనే భవిష్యత్తు ఉంటుందని సూచించారు. అంతేగాక ప్రతి వాలంటీర్ తమతమ గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల భాష ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి రాజగంభీర్ రావు, డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ బి శారద ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలు అదుపుచేయవచ్చు - మోపాల్ ఎస్సై

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా, మోపాల్ మండల్, కాల్ పోల్, గ్రామస్తులతో మోపాల్ ఎస్సై సమావేశమయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలను అదుపుచేయవచ్చని ఎస్సై యాదగిరి గౌడ్ అన్నారు. గ్రామములో ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు మందుకొచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహనా కల్పిస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయన వెంట గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## డీఈవో చేతుల మీదుగా అవార్డు అందుకున్న నలంద పాఠశాల విద్యార్థులు

**సూర్య ఏర్గట్ల**



ఏర్గట్ల : జిల్లా పట్టణం నిజామా బాద్ లో జరిగిన నేను సైతం కళ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది మహోత్సవ రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో ఏర్గట్ల మండల కేంద్రా నికి చెందిన నలంద పాఠశాల విద్యార్థులు నృత్యం చేసి అలరి ంచి, ముఖ్య అతిదుల దృష్టి సారిం చేలా చేశారు. దీనితో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును జిల్లా డి ఈ ఓ చేతుల మీదుగా అందుకున్నారని, మళ్ళీ బుధవారం విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో అభినంధించి, మరల బహుమతులని అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ రంగు వెంకట్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ దోస గణేష్, ఉపాధ్యాయ బృందం శ్వేతా, గౌరీ, సునీత, మేఘన, మానస, స్వప్న, సుమాయ సాధఫ్ షల్మా, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మొహన్ రెడ్డి

**సూర్య - బాన్సువాడ**



బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో న్యాయవాది మొహన్ రెడ్డిని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి సభ్యులతో కలిసి పనిచేస్తానని, తనమీద నమ్మకంతో తనని అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మొగులయ్య, కార్యదర్శిగా ఖలీల్ , అమీద్, అజీమ్ లను ఎన్నుకున్నారు.

## వ్యాధుల నిర్ధారణ పరీక్షలు వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు 30 సంవత్సరాలు పైబడిన వారికి బిపి, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు వేగవంతం చేయాలని, జిల్లా ఎన్ డి సి కోఆర్డినేటర్ ఊహశ్రీ చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ డి సి కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి యెమీమా, దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు

## నిరుద్యోగయువతను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్ల సాయబాబా

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉపాధి, చేయూత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశమొల్ల.సాయి బాబా గురువారం సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కూడా యువతను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారాని మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశమొల్ల తెలిపారు.


# జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## ట్రాఫిక్ నియమాలు పాటించని వారిని సీసీ కెమెరా ల ద్వారా గుర్తించి ఈ-చాలన్ విధింపు

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు....

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ను గురువారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిని సిసి కెమెరాలు ద్వారా గుర్తించి ఈ చలాన్లు విధించాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఆయన అన్నారు నేరాల నియంత్రణలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని ఆయన గుర్తు చేశారు ఈరోజు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉన్న కమాండ్ కంట్రోల్ సందర్శించి సిబ్బంది ఏ విధంగా ఈ-చలాన్ వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల అన్నిటి జిల్లా పోలీసు





కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేయడం జరిగింది అని ఈ కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుంది అని తెలిపారు. వాహనదారులు తమ యొక్క వాహనాలపై ఉన్న ట్రాఫిక్ ఈ- చాలన్స్ ను వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఎస్పి సూచించారు. ఇకపై ప్రతి వాహన దారులు కూడా స్వతహాగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటిస్తూ అదేవిధముగా పరిమితి వేగమును మించకుండా ప్రయాణం చేస్తూ సురక్షితముగ గమ్యములకు చేరే విదముగా ప్రయాణించగలరు. ఇలా చేసినచో తనతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చేసిన వారమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి తో పాటు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్టణాలనా ఈ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ అధ్యక్షులు మంగళూరు సాయికుమార్ ఉపాధ్యక్షులు జొన్నల వేణు క్యాషియర్ కడెం దేవరాజు కార్యదర్శి దుబ్బాక మురళి సంయుక్త కార్యదర్శి నవీన్ ముఖ్య సలహాదారులు మంగళారపు సుదర్శన్ జనపాల రామసామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పాలకవర్గం మాట్లాడుతూ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఏవైనా సమస్యలున్న తాము ముందుండి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సోదరులకు హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.

# లింగారెడ్డిపేట్ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ, చేసిన దంపతులు...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని లింగారెడ్డి పేట పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ చేశారు గురువారం, గ్రామానికి చెందిన నర్ల రాజు అఖిల దంపతులకు జన్మించిన పుత్రుడు మహాన్ష్ మొదటి పుట్టిన రోజు కానుకగా వారు విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, వారి సంతోషాన్ని విద్యార్థులతో పంచుకుంటూ కానుకలు ఇవ్వాలనే వారి మంచి ఆలోచనను ఉపాధ్యాయులు కొనియాడుతూ మహన్ష్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ మంచి స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు ఆశిస్సులు అందించారు, విద్యార్థులు అభినందనలు తెలిపారు,, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దాసిరాం, ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయిని ఉమాదేవి, నార్ల రాజు అఖిల, తదితరులు పాల్గొన్నారు.

# సమాఖ్య కార్యాలయంలో టైలరింగ్ శిక్షణ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల సమాఖ్య కార్యాలయంలో టైలరింగ్, కట్టింగ్‌పై ఎస్ హెచ్ జి సభ్యులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణను పద్మ, విజయలక్ష్మి అందించారు. ఏప్రిల్‌లో స్కూల్ పిల్లల యూనిఫాం తయారీపై మార్గదర్శనం ఇచ్చారు. రాజంపేట, శివయ్యపల్లి, అరగొండ గ్రామాల మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు లక్ష్మి హాజరయ్యారు..

# మార్కెట్ కమిటీలోని సమస్యలను పరిస్కరిస్తాం - మార్కెట్ కమిటి చైర్మెన్

**సూర్య - మోపాల్**



మార్కెట్ లోని సమస్యలను పరిస్కరిస్తా మని, ఏమైన ఇబ్బందులు ఉంటె తమ దృష్టికి తేవాలని నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని గాంధీ కూరగాయల మార్కెట్ సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యాపారస్తులు, రైతులకు సమస్యలు ఉంటె పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం డ్రైనేజీ పనుల మరమ్మత్తులను, పరశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

# అంబర్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పోచారం భాస్కర్ రెడ్డి

**సూర్య- బాన్సువాడ.**

బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామంలోని సహకార సంఘం ఉపాధ్యక్షుడు అంబర్ సింగ్ రెండు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు. గురువారం మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అంబర్ సింగ్ స్వగ్రామమైన రాంపూర్ తాండా లోని ఆయన నివాసానికి వెళ్లి అంబర్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్ సింగ్ హఠాత్ మరణం కలిచి వేసిందని, ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఆయన ప్రతి ఒక్కరి హృదయాల్లో నిలిచిపోయే వ్యక్తి అన్నారు.. నాయకులు హరి సింగ్, మోహన్ నాయక్, ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తుదారుల సంస్థ మేళలో వరంగల్ కలెక్టర్ చె అవార్డు పొందిన హాసకొత్తూర్ గ్రామ వాసి

**సూర్య కమ్మర్ పల్లి**




నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన తెడ్డు రాజన్న ఇటీవల మూడు రోజులు పాటు వరంగల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంస్థ మేళలో ఇతని కంపెనీ పేరు అనగా వేములవాడ రాజన్న రైతు ఉత్పత్తి కంపెనీ సంబంధించిన సామాగ్రిని అక్కడ స్టాల్లో ఏర్పాటు చేసి పాల్గొడం జరిగింది. అందులో భాగంగా మూడు రోజులపాటు తేదీన 25 నుండి 27 వరకు జరిగిన రైతు ఉత్పత్తి దారుల మేళాలో చివరి మూడో రోజున ముగింపు సభలలో పాల్గొన్న ప్రతి కంపెనీకి సంబంధించిన రైతు ఉత్పత్తిదారుల సేంద్రియ ఎరువులు మరియు సేంద్రియనికి సంబదించిన వస్తువుల పైన దృష్టి ఆలోచన సాధించిన వారిలో మన హాసకొత్తూర్ గ్రామానికి చెందిన తెడ్డు రాజన్న కంపెనీ పేరు వేములవాడ రాజన్న కంపెనీ ఎంపిక చేసిన సందర్భంగా అతనికి వరంగల్ కలెక్టర్ సత్య శారదా చేతుల మీదగా నిండు సభ ముకంగా జాతీయ అవార్డు తెడ్డు రాజన్న తీసుకోవడం జరిగింది. ఈ అవార్డు పొందిన సందర్భంగా గ్రామంలోని రైతులు, నాయకులు మరియు కుటుంబ సభ్యులు రాజన్నకు కంపెనీ సంబంధించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెడ్డు రాజన్న కుటుంబీకులు మరియు కంపెనీకి సంబంధించిన వారు పాల్గొనడం జరిగింది.

# ఇసుక పాయింట్ల పరిశీలన

**సూర్య మాక్లూర్**

మండలంలోని వల్లాభపూర్, చిక్లీ, గుంజీలీ గ్రామాలలో గల ఇసుక పాయింట్లను భూగర్భా, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూస్ శాఖల అధికారులు పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రామాలలో గల ఇసుక పాయింట్ల వద్ద నుండి ఇసుకను తీయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఇసుక పాయింట్లను పరిశీలించారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సర్వేయర్ కిషన్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ, మిగతా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జమిలి ఎన్నికల వల్ల దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న జమిలి ఎన్నికల విధానాన్ని దేశం లోని అన్ని పార్టీలు సహక రించి ఆమోదిస్తే దేశానికి ఆర్థికంగా ఎంతో లాభం చేకూరుతుందని మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ చెప్పారు. గురువారం మండలంలోని రామేశ్వర్ పల్లిలో జమిలి ఎన్నికలపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎప్పుడు ఏదో ఒకచోట ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల కోడ్ ప్రభావం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అలాగే ఆర్థికంగా దేశం ఎన్నికల నిర్వహణ ఖర్చు భారం మోయాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్, మండల ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి తిరుమలేష్, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరిగౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, భాఘవంత్ రెడ్డి, బాల్ల బాలింగం, గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న కైరం కొండ నారాయణ పదవి విరమణ సందర్భంగా గురువారం నారాయణ- నరసవ్వ దంపతులను శాలువా కప్పి సన్మానించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అందరి మన్ననలు పొందుతూ మంచి పేరు సంపాదించిన నారాయణ పదవి విరమణ పొందిన ఆయన సేవలను రెవెన్యూ సిబ్బంది వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి గుడిసె రాములు, నాయకులు పెద్దబచ్చుగారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన బోధన్ ప్రాంతంకే మంత్రి పదవి ఇస్తారా...?

- అభివృద్ధికి ఆమడ దూరం లో ఎల్లారెడ్డి నియోజకవర్గం...?
- అభివృద్ధి చెందనీ  నీయోజకవర్గానికి మంత్రి పదవి కేటాయిస్తే ప్రజలు హర్షిస్తారు...!
- ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే.
- కాంగ్రెస్ మంత్రివర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్రావు కు మంత్రిగా అవకాశం కల్పించాలి..!
- జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల శంకర్ నేత.



**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో  మంత్రి వర్గ విస్తరణలో కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి గెలుపొందిన మదన్ మోహన్ రావుకు  మంత్రి పదవి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల శంకర్ నేత ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయన గురువారం సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలిచిన మదన్మోహన్ రావుకు పలు దేశాల్లో ఐటీ కంపెనీలు ఉన్నాయని, అతనికి ఐటీ రంగంలో 25 సంవత్సరాల అనుభవం ఉందని, ఐటి రంగంలో అతని ప్రావీణ్యతను చూసి  మంత్రిగా అవుతారని  కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతల శంకర్ అతని అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలో మంత్రి పదవి మదన్ మోహన్ రావుకు దక్కాలని, కాంగ్రెస్ పార్టీ కొరకు ఇంతగా కష్టపడ్డా  మదన్మోహన్ రావు కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు మంత్రిగా నియమించాలని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్య కర్తలు,  అధిష్టానాన్ని కోరుతున్నారని తెలిపారు. పాత తాలూకా ఆయిన ఎల్లారెడ్డి నియోజకవర్గం  ఏర్పడిన నాటి నుండి ఎంతోమంది ఎమ్మెల్యేలుగా గెలిచి ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లలేకపోయారు, ఉమ్మడి జిల్లాలో వెనుకబడినదిగా ముద్ర వేసుకున్న ఎల్లారెడ్డి నియోజకవర్గం పై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించి మంత్రివర్గ ఏర్పాట్లు ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి కేటాయించాలని కోరుతున్నారు ఎల్లారెడ్డి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి గెలిచిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలుగా ఎంతోమంది ఎన్నికయ్యారు మొదటి ఎమ్మెల్యే టిఎన్ సదాలక్ష్మి (కాంగ్రెస్). 1967 జెట్టి ఈశ్వరి బాయి. 1972 మల్లీ జెట్టి ఈశ్వరీబాయి 1978 జనరల్ నియోజకవర్గంగా మారింది. 1983 నుండి టీ బాలా గౌడ్, అనంతరం 1989, 1994 , 1999 నేరెళ్ల ఆంజనేయులు . 2004, 2009, (2010 జనార్దన్ గౌడ్ 8 నెలలు  2014, రవీందర్ రెడ్డి ఏనుగు .2018 ,జాజాల సురేందర్ .2023 ,కే మదన్ మోహన్ రావు (కాంగ్రెస్)... 14 పర్యాయాలు ఎ ఎన్నికలు జరిగిన. ఒకే ఒక్కసారి నేరెళ్ల ఆంజనేయులకు 9 నెలలు మంత్రి పదవి లభించిన గానీ అభివృద్ధిని మర్చిపోయారు తమ స్వలాభం గురించి ఆలోచించే ఎమ్మెల్యేలు ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎప్పుడో అభివృద్ధి కావాల్సింది కానీ సరైన నాయకుడు లేక అభివృద్ధిలో వెనుకబడిందని, దాని తర్వాత వచ్చిన నియోజక వర్గాలైన బాన్సువాడ, కామారెడ్డి,లు అభివృద్ధి పథంలో ముందున్నాయని వాటి సరసన చేరాలంటే ఖచ్చితంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు  మంత్రి పదవి కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. అత్యంత దయనీయ పరిస్థితిలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఉందని అన్నారు కొన్ని గ్రామాలకు ఇప్పటికీ కనీస బస్సు సౌకర్యం,లేదంటే అతిశయోక్తి కాదేమో. మంచినీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేకపోవడం, కడు శోచనీయమని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బస్సు డిపో ఈ ప్రాంతానికి చాలా అవసరం సీనియర్ నాయకుడు అయినా ఉమ్మడి జిల్లా నిజమాబాద్ లోని బోధన్ నియోజక వర్గం నుండి గెలిచిన సుదర్శన్ రెడ్డికి  మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి జరుగుతున్న ప్రాంతానికే మళ్లీ మంత్రి పదవి ఇచ్చినట్టు అవుతుందని, వెనకబడ్డ ప్రాంత మైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు ఇస్తే వెనకబడ్డ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఇది పెద్దలు గ్రహించాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి అయితే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని, దేవుని లాగా వచ్చి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక సేవకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. అన్నదానం కార్యక్రమంలో ఆయన ముందున్నారని ఆయన సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని ఆ సేవా కార్యక్రమాలు ఆయనను గెలిపించాయని తెలిపారు. కరోనా కష్టకాలంలో ధైర్యంగా ముందుండి ప్రజలకు ధైర్యం చెప్పి అన్ని రకాల సౌకర్యాలు కల్పించారని కరొన కాలంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ఆ నెంబర్కు కాల్ చేస్తే ఉచిత అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్ అన్ని అందుబాటులోకి వచ్చేవని ఏ పదవి లేకుండా అంత పెద్ద సేవ చేయడం నిజంగా ఎల్లారెడ్డి ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని అలాంటి మంచి మనసున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు మంత్రిగా నియమిస్తే ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఇంకెంత అభివృద్ధి చేస్తాడో అని ప్రజలు ఆత్రుత తో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఆయనను మంత్రిగా నియమిస్తే కాంగ్రెస్ పార్టీ కి ప్రజలకు భవిష్యత్తులో మంచి సేవా కార్యక్రమాలు చేస్తాడని  తెలిపారు.














# ప్రైమరీ పాఠశాల సమస్య పరిష్కరించాలి

**సూర్య రాజంపేట**

కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి ప్రస్తుతం ఎంతో దయనీయంగా ఉంది. గత ప్రభుత్వం మాచారెడ్డి గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీ హెూదా కల్పించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు. అయితే, గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు గ్రామంలో తగినంత స్థలం లేకపోవడంతో, తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాలలోని రెండు గదులలో ఒక గదిని గ్రామపంచాయతీ కోసం ఉపయోగించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్ ఈ గదిని కేవలం ఆరు నెలలపాటు మాత్రమే ఉపయోగించుకుని, ఆ తర్వాత గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వేరే స్థలానికి మార్చుతామని హామీ ఇచ్చారు. కానీ, ఆరు నెలలు గడిచినప్పటికీ ఏడు సంవత్సరాలు పూర్తయినా గ్రామపంచాయతీ కార్యాలయం స్కూల్ నుంచి వేరే చోటికి మారలేదు. ఈ కారణంగా పిల్లలకు సరైన తరగతి గదులు లభించకుండా విద్యావ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలిఇకనైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వ సలహాదారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వేరే స్థలానికి తరలించి, పాఠశాల గదులను తిరిగి విద్యార్థులకు అప్పగించాలి. అలాగే, పాఠశాలకు అవసరమైన అదనపు గదులు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని దండబోయిన రాజేందర్ ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.


# కాంగ్రెస్ నాయకుడి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు..

**- మాజీ మిలటరీ సైనికుడు గంపల వెంకయ్య.**

**సూర్య నాగిరెడ్డిపేట్**



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మిలటరీ సైనికుడు గంపల వెంకయ్య ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎండి.ఫారూఖ్, కుతుబుద్దీన్,ఖలీమ్,రాశు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన డి.ఎస్.పి కి శాలువా తో సన్మానం చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి డిఎస్పీగా పదవి బాధ్యత చేపట్టిన సుంకరి శ్రీనివాసరావుకు గురువారం స్థానిక కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ లు శాలువాతో సన్మానం చేసి పూల బోకెను అందజేశారు  ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ నాలుగో వార్డ్ అధ్యక్షులు దుంపల శంకరయ్య ఆకుల హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఒడ్డేటమ్మ ఆలయ హుండీ ధ్వంసం

**సూర్య మాక్లూర్**

మండలంలోని ఓడ్యాట్ పల్లి గ్రామంలో గల ఒడ్డేటమ్మ ఆలయ హుండీనీ గుర్తుతెలియని దుండగులు గురువారం ఆలయ తలుపులు ధ్వంసం చేసి హుండీ పగులగొట్టారని గ్రామస్తులు పోలీసులకు పిర్యాదు చేశారు.దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హుండీ ధ్వంసాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.ఆలయ సంఘ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జి ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# సీజ్ చేసిన ఇసుక వేలం పాట

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలోని  పోలీస్ స్టేషన్లో గురువారం మూడు టాక్టర్ల ఇసుకను రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలంపాట ద్వారా 5100 రూపాయల ఆదాయం వచ్చిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్నారు.గత వారం రోజుల క్రితం అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వేలంపాట కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అశోక్ తో పాటు  తదితరులున్నారు. నిజాం సాగర్ పోలీస్ స్టేషన్లో వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

# ఎండలకు కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎంపీడీవో నరేష్**

**సూర్యలింగంపేట్**

ఎండలకు జాగ్రత్తలు తీసుకో వాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఉపాధి కూలీలకు సూచించారు. ఆయన గురు వారం లింగంపేట్ మండలంలోని భాయం పల్లి,కోర్పోల్ గ్రామంలోని ఉపాధి హామీ పనులను పరిశీలించారు.కోర్పోల్ గ్రామంలో ఫార్మేషన్ రోడ్ వర్క్,బాయంపల్లి గ్రామంలో ఫిష్ ఫండ్ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారంగా కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు.కూలీల శాతం పెంచి వారికి పనులు చూపించాలని క్షేత్ర సహాయకులకు సూచించారు.కూలీలు ఉదయం పూట పనులకు వచ్చి ఎండ కాకముందే ఇంటికి వెళ్లాలని తెలిపారు.అనంతరం కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించారు.ఆశ వర్కర్లు పిలిపించి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.కూలీలకు త్రాగునీటి సౌకర్యం పంచాయతీ కార్యదర్శిలు కల్పించాలని తెలిపారు.వీరి ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కాళిదాస్,సాయిలు కూలీలు పాల్గొన్నారు.